మహాత్మా గాంధీకి ఘన నివాళులు

గాంధీ జయంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు జిల్లా ఉన్నతాధికారులు, ఆయా పార్టీల నాయకులు తదితరులు ఘన నివాళులు అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.

– సాక్షి నెట్‌వర్క్


ఎల్లారెడ్డి తహసీల్దార్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి ఉద్యోగుల నివాళి


రాజంపేటలో..


కామారెడ్డిలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఎమ్మెల్యే కేవీఆర్


జిల్లా ఎస్పీ ఆఫీస్‌లో ఎస్పీ సింధుశర్మ ఆధ్వర్యంలో..


బల్దియా ఆఫీస్‌లో చైర్‌పర్సన్ ఇందుప్రియ ఆధ్వర్యంలో..


బీఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో..


పెద్దకొడప్‌గల్ కుబ్యానాయక్ తండాలో..


బిచ్కుందలో మాజీ ఎమ్మెల్యే హన్మంత్ సింధే ఆధ్వర్యంలో..


జుక్కల్ క్యాంప్ కార్యాలయంలో..


మద్నూర్ మండల కేంద్రంలో..


బాన్సువాడలో ఎమ్మెల్యే పోచారం ఆధ్వర్యంలో..


లింగంపేట మండల కేంద్రంలో..


జిల్లా కేంద్రంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి


బాన్సువాడలో కాసుల బాల్‌రాజ్ ఆధ్వర్యంలో..


కామారెడ్డి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో..


నస్రుల్లాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో..


సౌత్‌క్యాంపస్‌లో విద్యార్థుల ఆధ్వర్యంలో..


బీబీపేటలో..


మాచారెడ్డిలో..


పట్టణంలో టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో..


ఎల్లారెడ్డిలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో..


రామారెడ్డి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..


గాంధారి జెడ్పీ ఉన్నత పాఠశాలలో..


నాగిరెడ్డిపేట మండల పరిషత్ కార్యాలయంలో..


దోమకొండలో..


తాడ్వాయిలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో..


సదాశివనగర్‌లో స్వచ్ఛభారత్..


బీర్కూర్‌లో లయన్స్ క్లబ్ ప్రతినిధుల ఆధ్వర్యంలో..


పిట్లంలో ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో..


తాడ్కోల్ గ్రామ పంచాయతీలో..

క్లుప్తంగా

రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ టోర్నీకి క్రీడాకారులు



గాంధారి(ఎల్లారెడ్డి) : మెదక్ జిల్లా నారాయణ్‌ఖేడ్‌లో జరిగే జూనియర్ షూటింగ్‌బాల్ పోటీలకు మండల క్రీడాకారులు బుధవారం వెళ్లినట్లు జిల్లా షూటింగ్ బాల్ అధ్యక్ష, కార్యదర్శులు సాయికుమార్, లక్ష్మణ్ రాథోడ్ తెలిపారు. క్రీడాకారులు విజయంతో తిరిగి రావాలని వారు సూచించారు.

రెడ్డి సంఘం శాశ్వత సభ్యత్వం కోసం తీర్మానం



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని పద్మాజీవాడిలో రెడ్డి సంఘం సభ్యులు రాజాబహద్దూర్ వెంకట్రామారెడ్డి విద్యా పరిషత్ ట్రస్ట్‌లో రెడ్డి సంఘ సభ్యులందరూ శాశ్వత సభ్యత్వం కోసం ఏకగ్రీవ తీర్మానం చేశారు. సభ్యత రుసుము రూ. 5వేలను సంఘం నుంచి చెల్లించినట్లు రెడ్డి సంఘం సభ్యులు తెలిపారు. జిల్లాలో శాశ్వత సభ్యత్వం తీసుకున్న గ్రామంగా పద్మాజీవాడి రెడ్డి సంఘం నిలుస్తుందన్నారు.

గెలుపోటములు సహజం



మాచారెడ్డి : క్రీడల్లో గెలుపోటములు సహజమని సోమారంపేట ఉన్నత పాఠశాల హెచ్‌ఎం క్రీడల సెలెక్షన్ కన్వీనర్ భాస్కర్ అన్నారు. మంగళవారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీల ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కబడ్డీ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు.

కబడ్డీ టోర్నీ విజేతలు వీరే..

అండర్–14 బాలుర విభాగంలో ఎల్లారెడ్డి ప్రథమ, దోమకొండ ద్వితీయ స్థానంలో నిలిచారు. అండర్–14 బాలికల విభాగంలో ప్రథమ మద్నూర్, ద్వితీయ స్థానంలో కామారెడ్డి జట్లు నిలిచారు. అండర్–17బాలుర విభాగంలో ప్రథమ ఎల్లారెడ్డి, ద్వితీయ స్థానంలో సదాశివనగర్ జట్లు నిలిచాయి.బాలికల విభాగంలో ప్రథమ ఎల్లారెడ్డి, ద్వితీయ దోమకొండ జట్లు విజయం సాధించాయి.

రైస్‌మిల్లర్స్ జిల్లా అధ్యక్షుడికి సన్మానం



బీబీపేట : ఇటీవల జరిగిన రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో విజయం సాధించి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైనటువంటి బీబీపేట మండలం తుజాల్‌పూర్ గ్రామానికి చెందిన రాజేంద్రప్రసాద్‌ను బుధవారం మండల రైస్‌మిల్లర్స్, వాసవి క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. రైస్‌మిల్లర్స్ సమస్యల పట్ల ఎల్లప్పుడు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు, రైస్‌మిల్లర్స్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానం



భిక్కనూరు : రాష్ట్ర రాజధాని హైదరాబాద్ శిల్పకళావేదికలో ఈనెల 6వ తేదీ నుంచి నిర్వహిస్తున్న రెడ్డి ప్రజాప్రతినిధుల సన్మాన కార్యక్రమానికి రావాలని ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణరెడ్డికి రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర జేఏసీ నేతలు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆయనను ఆహ్వానించిన వారిలో రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్రజేఏసీ నేతలు కుంట చిన్నమల్లారెడ్డి, గర్గుల రాజేశ్వర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి ఉన్నారు.

జీపీ కార్మికులకు సన్మానం



భిక్కనూరు : మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామా ల్లో జీపీ కార్మికులను, సిబ్బందిని బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా వారికి శాలువాలతో సత్కరించి వారి కి స్టీల్ ప్లేట్లను గ్లాసులను అందజేశారు. ఎంపీడీవో రాజ్‌కిరణ్ రెడ్డి, ఈవో మహేష్‌గౌడ్, జీపీ కార్మికులు తదితరులున్నారు.

పీసీసీ చీఫ్ సన్మాన సభకు తరలిరావాలి



బాన్సువాడ : నిజామాబాద్‌లో ఈనెల 4న జరిగే టీపీసీసీ అధ్యక్షుడి సన్మాన సభకు కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలిరావాలని ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్ పిలుపు నిచ్చారు. బుధవారం నియోజకవర్గంలోని బాన్సువాడ, బీర్కూర్, నస్రుల్లాబాద్, వర్నీ, రుద్రూర్, చందూర్, మోస్రా, కొటగిరి మండలాల్లో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. బోయిని శంకర్, కృష్ణరెడ్డి, సురేష్‌బాబా, షాహిద్, మనోహర్, శంకర్‌పటేల్ తదితరులు ఉన్నారు.

‘ఉపాధి’ పనులను గుర్తించాలి


బెజుగం చెరువు తండాలో గ్రామసభకు హాజరైన ప్రజలు


తాడ్వాయి మండల కేంద్రంలో..

జిల్లావ్యాప్తంగా ఆయా మండలాల్లోని గ్రామాల్లో అధికారులు గ్రామసభలు నిర్వహించారు. గ్రామాలకు సంబంధించిన సమస్యలు.. వాటి పరిష్కారానికి సంబంధించి తీర్మానాలు చేశారు. ఉపాధి హామీ పనుల్లో భాగంగా కొత్త పనులను గుర్తించాలన్నారు. – సాక్షి వెబ్‌డెస్క్


లింగంపల్లి జీపీలో గ్రామసభకు హాజరైన ప్రజలు

భిక్కనూరులో..

బీబీపేట గ్రామ సభలో పాల్గొన్న ప్రజలు, అధికారులు

ఎల్‌వోసీ అందజేత

రాజంపేట : మండలం ఎల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన కప్పల రమేష్‌కు రూ. 2 లక్షల ఎల్‌వోసీని కాంగ్రెస్‌నాయకులు బుధవారం అందజేశారు. కొంతకాలంగా రమేశ్ అనారోగ్యంతో ఉండగా విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్ స్పందించి రూ. 2 లక్షల ఎస్‌వోసీ వచ్చేందుకు కృషి చేశారు. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి, సీనియర్ ఉపాధ్యక్షులు భీమరి శ్యామయ్య, శ్రీధర్, బన్సీలాల్, డివిజన్ ఎస్టీ సెల్ అధ్యక్షులు మదనలాల్, బీసీ సెల్ అధ్యక్షులు స్వామి తదితరులున్నారు.

నూతన కార్యవర్గం ఏర్పాటు

మాచారెడ్డి : ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం మాచారెడ్డి మండల కమిటీని జిల్లా గౌరవ అధ్యక్షుడు బట్టెంకి బాల్ రాజు, ఉపాధ్యక్షుడు తమ్మడి స్వామి ఆధ్వర్యంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాచారెడ్డి మండల అధ్యక్షుడిగా మరుపాక లక్ష్మీరాజం, ఉపాధ్యక్షుడిగా పొదర్ల రవీందర్, ప్రధాన కార్యదర్శిగా గుండెల్లి ప్రవీణ్, కోశాధికారిగా, మామిడి లింగం, కార్యదర్శులుగా కట్కూరి నాగరాజు, గుండెల్లి చిన్న చంద్రం, పొదర్ల ప్రవీణ్ సలహాదారులుగా గుండెల్లి ప్రశాంత్‌ను ఎన్నుకున్నారు.

బస్సును అడ్డుకున్న యువకులు

భిక్కనూరు : మండల కేంద్రం మీదుగా ఆగకుండా వెళ్తున్న ఆర్టీసీ బస్సును భిక్కనూరు మండల కేంద్రంలో కొందరు యువకులు అడ్డుకున్న సంఘటన బుధవారం చోటుచేసుకుంది. కామారెడ్డి డిపోనకు చెందిన ఎక్స్‌ప్రెస్ బస్సు హైదరాబాద్‌కు మండల కేంద్రం మీదుగా వెళ్తూ బస్టాండ్ వద్ద ఆగకుండా వెళ్లింది. దీంతో అక్కడ వేచిఉన్న ప్రయాణికులు గగ్గోలు పెట్టినా బస్సు ఆగలేదు. దీంతో కొందరు యువకులు వెంటనే బైక్‌లపై బస్సును వెంబడించి డ్రైవర్‌తో గొడవకు దిగారు. అదే సమయంలో బైక్‌పై వెళ్తున్న ఏఎస్సై జగదీశ్ వెంటనే కల్పించుకుని యువకులను సముదాయించి తిరిగి బస్సును బస్టాప్‌కు తీసుకొచ్చారు. దీంతో ప్రయాణికులు యువకులకు కృతజ్ఞతలు తెలిపారు.

అందరికీ న్యాయం చేయాలి

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా నాగిరెడ్డిపేట మండల కేంద్రం గోపాల్‌పేటలో చేపట్టిన విద్యుత్‌స్తంభాల ఏర్పాటులో చూపుతున్న పక్షపాత వైఖరిని నిరసిస్తూ బుధవారం సాయంత్రం మండలకేంద్రంలో స్థానికులు నిరసన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేశారు. జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా కొందరి ఇళ్ల వద్ద ప్రస్తుతం ఉన్న రోడ్డు నుంచి 15మీటర్ల దూరంలో స్తంభాలను ఏర్పాటు చేయగా మరికొందరి ఇళ్ల వద్ద 13–14మీటర్ల దూరంలో స్తంభాలు వేశారు. దీంతో ఇళ్లపై నుంచి విద్యుత్‌తీగలు వెళ్తున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే స్తంభాలు మార్చాలని డిమాండ్ చేశారు.

ఉద్యోగులకు బదిలీలు సహజం

తాడ్వాయి(ఎల్లారెడ్డి): ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగి బదిలీపై వెళ్లడం సహజమని ఇంటర్ నోడ్ అధికారి షేక్‌సలాం అన్నారు. తాడ్వాయి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. బదిలీపై వెళుతున్న అధ్యాపకుడు గౌతం, కళాశాలలో రికార్డు అసిస్టెంటుగా పనిచేస్తున్న బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు పొందిన లక్ష్మీని సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ యూసూఫ్‌హుస్సేన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ ఎదుట ఆందోళన

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని ఉత్తునూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్యులు సక్రమంగా రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తు గ్రామస్తులు ఆస్పత్రి ఎదుట బుధవారం ఆందోళన నిర్వహించారు. ప్రతి రోజు విధులకు రాకపోవడంతో చుట్టు పక్కల గ్రామాల నుంచి వస్తున్న రోగులు ఇబ్బందులకు గురి కావాల్సి వస్తోందన్నారు. వైద్యులు సక్రమంగా విధులకు హాజరయ్యాలే చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల కేంద్రం అధ్యక్షుడు దొడ్లె రవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడి మృతి

లింగంపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని కన్నాపూర్‌నకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బుధవారం నిజ్జని లక్ష్మయ్య(65) అనారోగ్యంతో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుడు గ్రామ ఉపసర్పంచిగా పనిచేశాడు. ఆయన భార్య సైతం గ్రామ సర్పంచిగా పనిచేసి గతేడాది క్రితం మృతి చెందినట్లు తెలిపారు.

సెల్‌ఫోన్ అప్పగింత

మాచారెడ్డి : పోగొట్టుకున్న సెల్‌ఫోన్ ను సీఈఐఆర్ ద్వారా ట్రేస్ చేసి బుధవారం మాచారెడ్డి ఎస్సై అనిల్ బాధితుడు కాకుల గుట్ట తండాకు చెందిన అబ్దుల్లాకు అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

‘ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తే సహించం’

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావుపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలను సహించబోమని మాజీ మండల కో–ఆప్షన్ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇర్షాదొద్దీన్ హెచ్చరించారు.

సౌత్‌క్యాంపస్‌లో ‘స్వచ్ఛతా హీ సేవ’

భిక్కనూరు : తెలంగాణ యూనివర్సిటీ సౌత్‌క్యాంపస్‌లో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులు బుధవారం పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. క్యాంపస్‌లోని చెత్తా చెదారాన్ని తొలగించారు. బీటీఎస్ చౌరస్తా వద్ద ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అంజయ్య, వలంటీర్లు పాల్గొన్నారు.

స్వచ్ఛతా వారోత్సవాల్లో దేవునిపల్లి విద్యార్థుల ప్రతిభ

కామారెడ్డి రూరల్: స్వచ్ఛత వారోత్సవాలలో భాగంగా కామారెడ్డి బల్దియా నిర్వహించిన పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దేవునిపల్లి విద్యార్థులు బహుమతులు గెలుచుకున్నారు. వ్యాసరచన పోటీలో ఫస్ట్‌గా 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని మీనాక్షి, డ్రాయింగ్ కాంపిటీషన్లో సాయిచరణ్ 9వ తరగతి విద్యార్థి బహుమతులు గెలుచుకున్నారు.

కానిస్టేబుళ్ల నుంచి టీచర్లుగా..

అంబటి రవి

రాము

మాచారెడ్డి : పోలీస్ కానిస్టేబుళ్లగా విధులు నిర్వహిస్తూనే టీచర్ ఉద్యోగం సాధించాలనే సంకల్పంతో కుటుంబ భారాన్ని మో స్తూనే డీఎస్సీలో సత్తా చాటారు ఇద్దరుమిత్రులు. మండలంలోని అక్కాపూర్ గ్రామానికి చెందిన అంబటి రవికి రెండు రోజుల కిందట విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో 78.2తో 66వ ర్యాంక్ సాధించాడు. అలాగే ఎల్లంపేటకు చెందిన గిరి పుత్రుడు రాము 75.90 మార్కులు రాగా 294 ర్యాంక్ సాధించాడు.